## శానిటేషన్ పరికరాలను అందజేత...

32వ తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ



కోరుట్ల మార్చి 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన చీపిర్లు క్లీనింగ్ మాప్స్ చెత్త బుట్టలు ప్యాడ్స్ వివిధ రకాల సామాగ్రిని హాస్పిటల్ శుభ్రపరచడానికి కావలసిన సామాగ్రిని హాస్పిటల్ సిబ్బందికి సూపరెండెంట్ డాక్టర్ సునీత రాణి చేతుల మీదుగా అందజేసిన తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా సహాయం చేసిన కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన పలువురు డాక్టర్లు ఈకార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ సునీత రాణి ఆర్ఎంఓ డాక్టర్ వినోద్ సానిటేషన్ ఇంచార్జ్ డాక్టర్ రమేష్ స్టాఫ్ నర్స్ సురేందర్ శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్ రాజేందర్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## ఆశాలను అరెస్టు చేయడం అన్యాయం...

న్యాయమైన వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...




కోరుట్ల మార్చి 25 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు 15వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తయిన వారికి ప్రమోషన్స్ సౌకర్యం ఇన్సూరెన్స్ సౌకర్యం ఆదివారంతో తో పాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పనిపారం తగ్గింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశ వర్కర్ల పై పోలీసులు దాడి చేయడం అమానుషంగా అరెస్టు చేయడాన్ని సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే ఆశ వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నది పోలీసులతో ఉద్యమాన్ని ఆపాలనుకుంటే ఈ ఉద్యమం ఉధృతంగా ముందుకు వస్తుందని ఆశా వర్కర్లకు ఆ చరిత్ర ఉన్నదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది అరెస్టు ఓయూ అంబర్పేట పోలీస్ స్టేషన్లో ఉన్న ఆశాలను సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆశయ రాష్ట్ర నాయకులు డీజే నరసింహ రావు కె రమేష్ లతో కలిసి వారికి మద్దతు తెలియజేశారు ఆశాలకు అంతకంతకు పనిపారం పెరుగుతున్నది కానీ వేతనం కేవలం 9700 మాత్రమే ఇస్తున్నది కనీస జీవనానికి కూడా ఇది సరిపోదు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు అధికారులకు వినతి పత్రాలు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేశారు చివరగా మంగళవారం చలో హైదరాబాద్ సందర్భంగా కోటిలో శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వచ్చారు వేలాదిమందిగా వచ్చిన ఆశలతో మాట్లాడి సమస్య ముఖ్యమంత్రి అధికారులతో చర్చించి పరిష్కరించకుండా మహిళలు బట్టలు విసిగి పోయేటట్లుగా మాగేసి వ్యాన్లలో పడేశారు రక్తం కారటట్లుగా దెబ్బలు తగిలాయి అరెస్టు చేసిన మహిళలందరినీ బేషరతుగా విడుదల చేయాలని మహిళలను నడిరోడ్డు మీద ఈడ్చి ఈ విధంగా అవమానించినందుకు ప్రభుత్వం వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం చర్చించి పరిష్కరించకపోతే సిపిఐ ఎం ఆందోళనకు పోనుకుంటుందని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హెచ్చరించారు

## ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు. దొంతగాని అప్పారావు గౌడ్

అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.....

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు.....

ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు గౌడ్.



కోదాడ రూరల్ మార్చి 25(వుదయం) ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని కాపుగల్లు గ్రామ బిఆర్ఎస్ నాయకులు ,ప్రముఖ వ్యాపారవేత్త దొంతగాని అప్పారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో గల మసీదు లో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ముస్లింల సంక్షేమానికి బి ఆర్ యస్ పార్టీ అన్ని విధాలుగా తోడుంటుందని తెలిపారు. ప్రతి రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు షేక్ హుస్సేన్, మీరా, మొఘల, సైదులు ,ఖాసిం ,మస్తాన్, లాలు, సలీం, నజీర్, బి ఆర్ యస్ నాయకులు బోస్ బాబు, గోపి, నరేష్, గంటా శ్రీనివాసరావు , పాపారావు, చంద్రయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలి...

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ గ్రౌండింగ్ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసుకోవాలి...

బీర్పూర్ సారంగాపూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





జగిత్యాల మార్చి 25 (వుదయం ప్రతినిధి) బీర్పూర్ మండల కేంద్రంలోని పీహెచ్ హెల్త్ సబ్ సెంటర్ బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలో మంగళవారం ఇదిరమ్మ ఇండ్లు తాళ్ళ ధర్మారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి హెల్త్ సబ్ సెంటర్ పలు నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు బీర్పూర్ మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ తాళ్ల ధర్మారం గ్రామంలో 20 లక్షల వ్యయంతో సబ్ సెంటర్ కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షల వ్యయంతో సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లిలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు నిర్మాణ దశలో ఉన్న పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు సారంగాపూర్ మండలంలో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ రెండు నెలల లోపు పూర్తి చేయాలని అలాగే తాళ్ల ధర్మారంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి వరకు పూర్తి చేయాలన్నారు కొల్వాయి గ్రామం సబ్ సెంటర్ పనులను 20 రోజుల్లో లోపు పూర్తి చేయాలని లక్ష్మీదేవి పల్లిలోని గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు అనంతరం బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ స్థలాల పనుల పురోగతిని పరిశీలించారు ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం మాత్రమే నిర్మించుకోవాలని నిర్మించుకున్న వారికి మాత్రమే దశల వారీగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు ఇండ్ల నిర్మాణ దశలో ఉన్న పనుల వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డిపిఓ మధన్ మోహన్ డిఈ మిలింద్ హౌసింగ్ డిఈ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు సన్నద్ధం కావాలి..

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన...

ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి...



జగిత్యాల మార్చి 25 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఓ రెవెన్యూ ట్రాన్స్పోర్ట్ అధికారులు మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి యాసంగి ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై రివ్యూ నిర్వహించారు యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు జగిత్యాల జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు జిల్లాలో మొత్తం 424 వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో ఐకెపి ద్వారా 132 కేంద్రాలు.పిఎసిఎసి ద్వారా 291 కేంద్రాలు మెప్మా ద్వారా 1 కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ తేమ యంత్రాలు క్లీనింగ్ మిషన్లు వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు మొదలకు సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు పంట కోతలు జరిగేటప్పుడు హార్వెస్టర్లతో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు వేసవికాలం నేపథ్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా డీఎం మార్కెటింగ్ అధికారి జితేందర్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల



యాదాద్రి భువనగిరి/ రాజపేట, మార్చి 25 వుదయం ప్రతినిధి:
రాజపేట మండలంలోని పైలట్ గ్రామమైన బూరుగుపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మంగళవారం రాజపేట మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల పరిశీలించారు. లబ్ధిదారులతో, మేస్త్రీలతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారిని వెంట ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.

## బేగంపేటలో తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 25 వుదయం ప్రతినిధి:రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్యాట కిష్టయ్య మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు చెట్టు ఎక్కిన కిష్టయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చికిత్స కోసం రాజపేట ఆసుపత్రికి తరలించగా భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు పేట కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## అలంపూర్ ఆలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల మార్చి 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్ యొక్క ఆధ్యాత్మిక/ యాత్రా అవసరాలు, స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున, దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటుపర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, ఆలయ పరిసరాల అభివృద్ధి, సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్, ఇంట్రా ఈ.ఈ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి,15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు. ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు. దేవాలయానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుండి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని, మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ను, భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్- కర్నూలు నుండి ఆలంపూర్ మార్గాల్లో దిశానిర్దేశక బోర్డులు, నంది %ద% శివ చత్రువుల్లో సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే బస్టావ్, ఆటోస్టాండ్ అభివృద్ధి, సైన్‌బోర్డులు, గోడలపై పెయింటింగ్ పనుల కోసం ఫీల్డ్ విజిట్ నిర్వహించి 15 రోజుల్లో లైన్ అంచనాలను సమర్పించాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశించారు. ప్రస్తుత పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి గ్రీనరీని పెంచాలని, టాయిలెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక శాఖ అధికారులకు ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత నిర్వహణ, పచ్చదనం పెంపొందించేందుకు వృక్షార్చన, చెట్లను నాటడం, పర్యావరణ అనుకూల అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాఖల వారీగా వారం రోజులలో ప్రతిపాదనలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, అసిస్టెంట్ స్థాపతి గణేష్,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బిఎస్.ఈ. వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కంపెనీల ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమం...

జగిత్యాల మార్చి 25 (వుదయం ప్రతినిధి) ప్రధానమంత్రి నైపుణ్య శిక్షణ పథకం కింద కోటి మంది యువతీ యువకులకు 12 నెలల నిర్ణీత గడువులో ఎంపిక చేసుకున్న వ్యాపార రంగంలో దాదాపు 200 ప్రముఖ కంపెనీల ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమం రూపొందించబడినది పెట్టి నైపుణ్యం శిక్షణ యువతి యువకుల యొక్క ఆసక్తి గల రంగాలలో వ్యాపార ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుటకు సొంతంగా నిలదొక్కు కొనుటకు పథకం దోహదపడగలదు ఈ పథకం 21 నుండి 24 సంవత్సరాల యువతీ యువకులు అర్హులు పూర్తిస్థాయి ఉద్యోగ ఉపాధి కలిగి ఉండి లేదా చదువుకునే వారికి ప్రభుత్వం ఉద్యోగం కలిగి ఉన్న వారి కుటుంబ సభ్యులకు వర్తించదు. రాష్ట్రంలోని భద్రాది కొత్తగూడెం మేడ్చల్ మల్కాజ్గిరి పెద్దపల్లి జిల్లాలలో గల దాదాపు 200 కంపెనీలలో నైపుణ్య శిక్షణ పొందుటకు రెండవ దఫా నమోదు ప్రక్రియ తేదీ 31 3 2025 వరకు పొడిగించబడినది కావున ఆసక్తి కలిగి ఉండి అర్హులైన యువతీ యువకులు ఏది 31 మూడు 2025లోగా పిఎంఐఎస్ పోర్టల్ www. Pminternsship.mca.gov.in ద్వారా నమోదు చేసుకోగలరని తెలియజేయనైనది

## విద్యాధర విద్యార్థిని సహస్ర కీర్తన నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపిక..!




వరంగల్ పశ్చిమ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈరోజు నవోదయ ఫలితాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా సహస్ర కీర్తన అనే 6వ తరగతి విద్యార్థిని ప్రవేశ పరీక్షలలో విజయము సాధించిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. 2025 జనవరి 18న నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో విజయం పొందినందుకుగాను ఆమె తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థిని విద్యార్థులందరూ కూడా ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యాధరి ఉన్నత పాఠశాల నుంచి సహస్ర కీర్తన ప్రవేశ పరీక్షలో సీటు పొందడం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ వైవి అపర్ణ వెంకటేశ్వర్లు అన్నారు.

ఈ సందర్భంగా పలువురు టీచర్లు మాట్లాడుతూ సహస్ర కీర్తన విద్యలో ముందంజలో ఉండేదని.. ఆటపాటల్లో సైతం చురుకుగా పాల్గొనేదని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## వంద రోజులు ఉచితంగా మంచినీటి సరఫరా

జహీరాబాద్, మార్చి25(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలో వంద రోజులపాటు ఉచితంగా ప్రజలకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ తెలిపారు. సంగారెడ్డిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండో మున్సిపాలిటీలో జూన్ 25వ తేదీ వరకు ఉచితంగా నీటిని అన్ని వార్డుల్లో సరఫరా చేస్తామని చెప్పారు.

# లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలి

## – జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆమె అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాల సాధన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్ధమయి ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెల్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆమె తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

# అసభ్యకరమైన అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలి!

- అందాల పోటీలు స్త్రీ శరీర ప్రదర్శన తప్ప మరేమీ కాదు
- మహిళల సాధికారతను ప్రోత్సహించండి
- భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్




హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : భారతదేశ నైతిక విలువలు మరియు సాంస్కృతిక నైతికతను దిగజార్చే అసభ్యకరమైన అందాల పోటీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలనీ భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేసారు. హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలను నిర్వహించడాన్ని వ్యతరేకిస్తు, మహిళలను హానికరమైన వస్తురూపీకరణ మరియు సామ్రాజ్యవాద ప్రయోజనాలను ప్రోత్సహించే ఈ పోటీలను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ హైదరాబాద్, హిమాయత్ నగర్జంక్షన్ వద్ద మంగళవారం రోజున భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రదర్శన నిర్వహించింది. అందాల పోటీలను రద్దు చేయాలనీ, మహిళల అభివృద్ధిని ప్రోత్సహించలని, మహిళా సాధికారతకు ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్బంగా నేదునూరి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో అసభ్యతకు చోటు లేదని, హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అందాల పోటీని నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించడాన్ని తీవ్రంగా ఖండించారు. అందాల పోటీలు స్త్రీ శరీర ప్రదర్శన తప్ప మరేమీ కాదని, సామ్రాజ్యవాద మార్కెట్ల విస్తరణను ప్రోత్సహించడానికి మరియు వాణిజ్య ఉత్పత్తులను విక్రయించడానికి రూపొందించబడ్డాయని అనే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సృష్టికి పథకాలను ప్రవేశపెట్టడంలో, మహిళల భద్రతను నిర్ధారించడంలో లేదా మహిళలపై హింసాత్మక చర్యలపై తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని, ఇటువంటి అందాల పోటీలను నిర్వహించడం అనేది నిజమైన సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మాత్రమే ఉద్దేశించబడిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పి. ప్రేమపావని మాట్లాడుతూ అసలే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీని నిర్వహించడం ద్వారా తెలంగాణకు అదనపు ఖర్చు తప్ప ఏమి లభిస్తుందని ప్రశ్నించారు. మహిళల హానికరమైన వస్తురూపీకరణ మరియు సామ్రాజ్యవాద ప్రయోజనాలను ప్రోత్సహించే ఈ అందాల పోటీని హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన అవసరం లేదని, వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పడాల నళిని, ఎస్ ఛాయాదేవి లు మాట్లాడుతూ మహిళల విద్య, నైపుణ్యాలు, కెరీర్, సాధికారత మెరుగుపరచడంపై దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలను నిర్వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంప్రదాయ సామాజిక విలువలను నిలబెట్టడం కోసం కృషి చేయాలి తప్ప, అందాల పోటీలకు అనుమతిచ్చి సమాజంలో అసభ్యతకు చోటు ఇవ్వడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో జరగబోయే అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలనీ లేనిపక్షం మే 7 నుండి 31 వరకు జరిగే ఈ అందాల పోటీలను అడుగడునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీద, నాయకురాళ్లు ఎన్. కరుణ కుమారి,జ్యోతి శ్రీమాన్, షహనా అంజుమ్, రొయ్యల గిరిజ, ఎం. లక్ష్మి, కె. అరుణ వి. కమల ఏ. దేవమ్మ, సిహెచ్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు.



ఖానాపురం మార్చి 25 వుదయం ప్రతినిధి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మండల ప్రజల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు క్షుణంగా పరిశీలించి ప్రజలకు కావలసిన అన్ని రకాల మందులను ఉచితంగా అందజేయాలని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు పట్టికను క్షుణంగా పరిశీలించారు. మండల ప్రజలకు ఈ సీజన్లో వ్యాపించే వ్యాధులపై వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్, మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, అనిల్ కుమార్,నాగరాజు,పల్లె డాక్టర్ కల్పన,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య,నర్సింగ్ ఆఫీసర్ చిన్ని,హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎన్సిడి స్టాఫ్ నర్సు బిత,వైద్య సిబ్బంది భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, విజయ,సుజాత, వినోద మేరీ, రమ్య, భార్గవి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ



మధిర మార్చి 25 (వుదయం ప్రతినిధి) మంగళవారం బోనకల్ మండల కేంద్రం కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముస్లింలకు రాజీవ్ వికాస్ రుణాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ నాలుగు శాతం నుండి 12 శాతానికి పెంచాలని, ముస్లింలకు సబ్ ప్లాన్ ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ఈనెల 28వ తారీకు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం నందు రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి గౌరవ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాల ముస్లిం సోదరులు , మండల అధికారులు అన్ని పార్టీల మండల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు .

ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యులు జానీ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు జానీమియా ,మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉపాధ్యక్షులు షాజహాన్, బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్ ,కమిటీ సభ్యులు రఫీ,దస్తగిరి ,బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అనేకమంది ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొని తోఫా ను అందుకున్నారు .

# విజయవాడ కనకదుర్గ సేవలో మాజీ మంత్రి కొప్పుల





ధర్మపురి,మార్చి 25( వుదయం విలేకరి ):మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళ వారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.తదుపరి అర్చకులు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్ర ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, లోక బాపు రెడ్డి, హరి చరణ్ రావు, ఓరుగంటి రమణారావు, ముత్యాల బలరాం రెడ్డి, మాధవ రావు, రాజసుమన్ రావు,సాగి శ్రీనివాస్ ,మారం జలెంధర్, గంగాధర్ రావు,దూలం సంపత్ ఉన్నారు.

# కొత్తూరు గ్రామంలో ఇంటి పనులు నల్ల పనులు 100% వసూలు.

## కార్యదర్శిని సిబ్బందిని అభినందించిన ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్.





ఖానాపురం మార్చి 25 వుదయం ప్రతినిధి.మండలంలోని కొత్తూరు గ్రామంలోని ఇంటి పన్నులు నల్ల పన్నులు 100% వసూలు చేసి జిపి ఖాతాలో జమ చేసిన గ్రామ కార్యదర్శి పులి శ్రవంతి కరోబార్ కాసు యాకయ్యను సిబ్బందిని ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని కార్యదర్శులు సిబ్బంది ఇంటి పనులు నల్ల పనులు పూర్తి స్థాయిలో వసూలు చేసి జిపి ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. గ్రామంలోని ఇంటి పన్నులు రెండు లక్షల 50 వేలు, నల్ల పనులు లక్ష 47 వేల రూపాయలు వసూలు చేసి జీపీకాతులో జమ చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు.

# ఆశల అక్రమ అరెస్టులను నిరసనగా సిఐటియు ధర్నా



మధిర మార్చి 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం సోమవారం హైదరాబాద్ లోని మెడికల్ అండ్ హెల్త్ కమిషనరేట్ ఎదుట ధర్నాకు వెళుతున్న పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి తీవ్రంగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తలపోలు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు పావినేని రామనర్సయ్య ఖండించారు.తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ%శీ% ఇచ్చిన హామీలు,కార్మిక హక్కులను గుర్తు చేస్తూ ఆశా,అంగన్వాడి టీచర్స్,మధ్యాహ్న భోజన కార్మికులు సంఘటిత సంఘటిత కార్మికులు శాంతియుత నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారం రోజులుగా వీరిపై అనేక ఆంక్షలు నిర్బంధాలు విధిస్తున్నారని కార్మికుల కార్మిక సంఘం నాయకుల వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లొకేషన్స్ ద్వారా ఇంటి వద్దకెళ్లి రాత్రి సమయాలలో హౌస్ అరెస్టు చేయటం నిర్బంధించటం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు. నిన్న ఆశాలను అరెస్టు చేసినందుకు నిరసనగా ఈరోజు మధిర పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఆశాలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధాన్యం మిల్లింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

- రైస్ మిల్లుల రికార్డుల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్
- యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసుకోవాలి
- అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత



ధర్మపురి మార్చి 25(వుదయం విలేకరి):మిల్లర్లు వారికి కేటాయించిన ధాన్యం మిల్లింగ్ వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబందించి ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని వాన కాలం మిల్లింగ్ ను పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత పేర్కొన్నారు.మంగళవారం బుగ్గారం, ధర్మపురి మండలాల పరిధిలోని పలు ధాన్యం మిల్లింగ్ ఇండస్ట్రీలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు.మిల్లింగ్ పాయిం ట్లు,రికార్డులను తనిఖీ చేశారు. కేటాయించిన ధాన్యం, మిల్లింగ్ పూర్తయిన ధాన్యానికి సంబంధించిన వివరాలను మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభించే సమయం కూడా ఆసన్నమవుతున్నందున వానాకాలం ధాన్యం మిల్లింగ్ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు .అనంతరం చిన్నాపూర్ గ్రామంలోని నర్సరీని సందర్శించారు.తిమ్మాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డు లను తనిఖీ చేశారు.ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కల్పించి ఈనెల 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని పంచాయతీ అధికారులకి సూచించారు.ఇప్పటివరకు పూర్తయిన ఎల్ఆర్ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో డిఎస్ఓ జితేందర్ రెడ్డి ,ఎఫ్ ఐ రాజేందర్ ప్రసాద్,ధర్మపురి తహశీల్దార్ కృష్ణ చైతన్య,బుగ్గారం తహశీల్దార్ ఎంఎ మాజిద్,ఎంపిడిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్ర ఆవిష్కరణ...



కోరుట్ల మార్చి 25 (వుదయం ప్రతినిధి) ప్రతి సంవత్సరం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దేశమంతా నిర్వహించే విర హనుమాన్ విజయ యాత్ర ని ఈ సంవత్సరం కూడా బజరంగ్ దళ్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8వ తేదీన నిర్వహించడం జరుగుతుంది ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం కోరుట్ల పట్టణంలో గల అతి ప్రార్ధనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ బీజేపీ బీజేవైఎం జనసేన స్థానిక హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు